ఈవారం గ్రహబలం

3-11-1963 మొదలు 10-11-1963 వరకు

గ్రహస్థితి

మిధునంలో రాహువు, తులలో రవి బుధులు, వృశ్చికంలో కుజశుక్రులు, ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో వక్రి గురువు, వృషభ, మిధున కర్కాటక, సింహాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక1)

ఈ వారంలో మీ అదృష్టం పెరిగే సూచన లున్నవి, స్పెక్యులేషన్ వంటి ప్రయత్నాలలో అకస్మాద్ధన ప్రాప్తి కలుగవచ్చు. వంశంలో మీ అంతస్తు పెరుగుతుంది. మాటలతో చమత్కారంగా మీ పనులు చక్కచేసుకుంటారు. బంధుమిత్రులకు సహాయం చేస్తారు. అధికారులను చేతిలో వేసుకొనుటకు రహస్యపు ఖర్చులు చేస్తారు, దేవతా దర్శనం చేస్తారు. కోర్టు కచ్చేరీ వ్యవహారాలు అనుకూలించును. పిల్లల అభివృద్ధిని గురించిన ఆలోచనలు చేస్తారు. 5,6 తేదులలో నూతన పరిచయాలు చేస్తారు, దూరదేశం నుంచి సంతోషం కల్గించే వార్త లందుతాయి. సాహిత్య, రంగంలో అభివృద్ధి కల్గుతుంది. స్థిరాస్తి కి సంబంధించిన లావాదేవీలు లాభించును, కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతవి పశువులు, పాడివంటలు, వృత్తిగా ఉండును. వృత్తి వ్యాపారాలు కొద్ది శ్రమ కల్గినా ఫలితం బాగుంటుంది. ఉద్యోగంలో చిక్కులుండవు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర1,2

మీరు అనేక రకాల వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది. అందరినీ ఒక విధగా చూడడానికి వీలుండదు. కొందరు మోసపు వృత్తితో మిమ్ములను తప్పుమార్గాలకు త్రిప్పడానికి చూస్తారు. వారిని గమనించుకుంటూ మీ పనులు సవరించుకోండి. అవసరసమయాలలో మాట బెట్టు సరి, చమత్కారంతో వ్యవహరించండి. స్థిరాస్తికి సంబంధించిన చికాకులు, సష్టాలు కలుగే సూచనలున్నవి. పిల్లలతో అభిప్రాయ భేదాలు వచ్చును. కోర్టు కేసులు వాయిదా వేయించుకోండి, బంధువులకు మీ ఆంతంగిక విషయాలు తెలియనీయకండి. మీ డబ్బు తింటూ మీకు అపకారం చేసే వారుంటారు. శుభ కార్యాలకు ఆటంకాలు కల్గించును. కుటుంబవిషయాలలో అశాంతి కల్గించును. వృత్తివ్యాపారాలలో ఖాతాలు ఎదుర్కోవలసి ఉంటుంది. ఉద్యోగంలో) బాధ్యతలు పెరుగుతాయి.

మిధునం

మృగశిర 3,4, ఆరుద్ర, పునర్వసు 1,2,3

మీరు ఊహించని మార్పులు వచ్చును తలచిన పనులు నిరభ్యంతరంగా జరిగిపోతాయి. కాని మీ అభివృద్ధిని చూచి ఓర్వలేని బంధువులు దుష్ప్రచారం సాగిస్తూ ఉంటారు. వాటివల్ల వచ్చే ప్రమాదం లేకపోయినా అప్పుడప్పుడు అశాంతిఅనుమానాలుకల్గుతూఉంటాయి. విద్యా వ్యాసంగాలకు కొద్ది అటంకాలు కనిపిస్తాయి. లలిత కళయందు సంబంధమున్న వారికి నూతన అవకాశాలు లభించును. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలకు ప్రస్తుతం గ్రహచారం అకూలంగాలేదు. రాజకీయాలకు దూరంగా ఉండండి. మీ నడత అధికారులను సంతోష పరుస్తుంది. ఉద్యోగంలో పైకి పోవడానకి సిపార్సులు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో పెద్ద మార్పులు కన్పించవు. టూర్పులు వంటి ఇబ్బందులు కొంత ధనవ్యయంతో సర్దుబాటు చేసుకుంటారు. 9వ తేదీన సంతోషవార్తలు వింటారు.

కర్కాటకం

(పునర్వసుఖ, పుష్యమి, ఆశ్లేష)

మిత్రుల ముఖప్రీతి మాటలకు మోసపోయి అనవసరపు వ్యవహారాలలో తలదూర్చకండి. స్వబుద్ధితో ముందు వెనుకలు యోచించుకొని మీ పనులు చూచుకొనుటవల్ల కార్యజయం పొందుతారు. గ్రహబలం అన్నివిధాలా అనుకూలంగా ఉంది, సంఘ కార్యాలలోను, సమావేశాలలోను పాల్గొంటారు. గొప్పవారి పరిచయంలభించును. పుణ్యక్షేత్ర దర్శన ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక విషయంలో రావలసినపైకం చేతికందుట ఖర్చులకు ఇతరుల సహాయం కోరుతారు కుటుంబవిషయంలో ఆరోగ్యాలుతృప్తిగా ఉండవు. పాడివంటలు తృప్తిగాఉండును నూతన కాంట్రాక్టులు సంపాదించుకొంటారు. అగ్రిమెంట్లు, దస్తావేజులు పూర్తి చేయుటకు ప్రారంభంలో కొద్ది ఆటంకాలువచ్చి చివరకు అనుకూలిస్తాయి. వృత్తి వ్యాపారాలు తృప్తిగా నడిచి పోతాయి. ఉద్యోగంలో స్థానచలన సూచనలున్నవి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర,)

మీరు ప్రజాహిత కార్యాలలో పాల్గొంటారు. పదిమందిలో గౌరవం పొందుతారు. ఎయితే కావలసిన పనులయందు చూపిన శ్రద్ధ కుటుంబ విషయాలలో చూపకపోతే అపార్థాలకు వస్తాయి మీ మాటలకోసం అనుకుంటూ ఇతరులకు ఉపకారాలు చేస్తారు. ఆదాయంలో పెరుగుదల కనిపించును. ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతాయి. పెట్టుబడుల కుకూడాడబు అవసరముటుంది మీక్రింద పనిచేసేవారు మీ పనులయందు సహకరిస్తారు. ఒకచిన్ననాటి మిత్రుని కలుసుకుంటారు పాడివంటలు లభివృద్ధిగా ఉండును మీ ఆరోగ్యవిషయంలో అశ్రద్ధ చేయకండి కుటుంబంలోని వారు మీ పనులకు ఆటంకములు చేస్తారు. వారి మాటలు పట్టించుకొని మనసు పాడుచేసుకోకండి వృత్తి వ్యాపారాలు గౌరవప్రదంగా సాగితాయి. ఉద్యోగంమాట పడకుండా నిర్వహించుకుంటారు.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త, 2)

పరిస్థితులలో మార్పులు కన్పించి క్రమంగా అన్ని రంగాలలోను అభివృద్ధి కనిపిస్తుంది. అధికారులతో లోగడఉన్న అనుమానాలు పోయి. అభిమానం సంపాదించుకుంటారు కాంట్రాక్టు పనులు అగ్రిమెంట్లు అనుకూలంగా పూర్తి అవుతాయి. బంధు మిత్రులలో గౌరవం పొందుతారు. దూరదేశంనుంచి సంతోషవార్తలు అందుతాయి, పాడివంటలుఅభివృద్ధిగాఉంటాయి. వాహనసుఖం పొందుతారు. ఆదాయం పెరుగుతుంది. సాహిత్య రంగంలో అభివృద్ధి సాధించి కల్గుతారు. సభ్యాంగత్వం చేస్తారు. దానధర్మాలు చేస్తారు, వివాదాలలో ప్రతికూలను మంచి మాటలతో మీ మార్గానికి త్రిప్పుకొని రాజీ పరిష్కారాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు మీ అంచనా ప్రకారం లాభించును ఉద్యోగములో చిత్రమైనమార్పులు కన్పించును 7,8 లలో ప్రయాణాలు చేస్తారు.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీకు ఉత్సాహం, స్థైర్య సహసాలు ఉన్నా, కారణంలేని మాన్యం ఏర్పడుతుంది. పనులయందుచురుకుతనం చూపలేరు. ఒక విధమైన వైరాగ్యం, నిర్లిప్తత కనిపిస్తుంది. ఏకాంతంగా ఉండాలని, విశ్రాంతి తీసుకోవాలని ఆశిస్తారు. మీ పై వారుమిమ్ములను సూనిస్తున్నారనే సందేహం కలుగుతుంది. దైవచింతన పెరుగుతుంది. గ్రంథపఠన చేస్తారు. వ్యవహారాల బాధలుండవు. అకస్మాత్తుక ఒక వ్యక్తి మీవద్దకువచ్చి కొన్ని సలహాలు ఇచ్చి ధైర్యం కలుగచేస్తారు. దానివో కొంత ఉద్రేకం కార్యాసక్తి పెరుగుతుంది. కుటుంబంలో ప్రశాంతత ఉంటుంది. పాడివంటలు మామూలుగా ఉంటాయి. వృత్తి వ్యాపారాలు మీరు శ్రమపడకుండా సాగిపోతాయి. ఉద్యోగంలోవారంత మందు సంతోషం కల్గుతుంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ట)

ఈవారం సంతోషంగా ప్రారంభమౌతుంది. మధ్యలో కొన్ని వ్యతిరేక శక్తులను ఎదుర్కొనవలసి వస్తుంది. వాటిని నిగ్రహించి జయపడకల్గుతారు అధికారులతో ఎంతవరకు అవసరమో అంతవరకే సంబంధం పెట్టుకోవడం మంచిది. ఎక్కువగా చనువుగాఉండం మంచిదికాదు. శ్రమకు ఓర్చుకోకల్గుతారు. దేవతాదర్శనం, తీర్థయాత్రలను గురించిన ఆలోచనలుచేస్తారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. ఇతరులను గురించిన ఖర్చు లు పెరుగుతాయి. తూర్పు దిశనుంచి సంతోషవార్తలు వస్తాయి. కుటుంబంలో ఆనంద సంతోషాలుంటాయి. పాడివంటలు అభివృద్ధిగా ఉండును ఆహారవిహారాలలో జాగ్రత్త అవసరము సాహసకార్యాలకు తొందరపడకుండగుట మంచిదికాదు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగంలో మనస్థిమితం కల్గుతుంది. కాని జవాబుదారి పెరుగుతుంది, వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోతాయి,

ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాఢ1)

మనసులో పరిపరివిధాల ఆలోచనలు కల్గుతూ ఉంటాయి, నిలకడ ఉండదు. యీ సమయంలో ఆప్తులసలహాలు అనుసరించడం మంచిది, భగవంతుడిచ్చిన దానితో తృప్తిపడి సంతోషంగా కాలం గడపడానికి ప్రయత్నించండం గౌరవ మర్యాదలకు లోపముండదు. ఆదాయములో చెప్పుకోతగిన మార్పులు కన్పించవు నిత్యకృత్యఅవసరాలకు లోటుండదు. సాటివారి అసూయలు లెఖచేయకండి వాటివల్ల పరోక్షంలో కీర్తి పెరుగుతుంది, స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు అగ్రిమెంట్లు పూర్తిఅవుతాయి. కుటుంబంలో సుఖ సంతోషాలు ఉంటాయి, సహవాసాలలో పాల్గొంటారు, విద్యార్థులకు ఆనందసమయం తోబుట్టువులకుసహాయంచేస్తారు,మీక్రింది వారు మీయందు విశ్వాసంగా ఉంటారు, వృత్తివ్యాపారాలు మీ కృషిలేకుండా లాభదాయకంగా సాగుతవి ఉద్యోగం మామూలుగా జరుపుకుపోతారు.

మకరం

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణ,ధనిష్ట 1,2

మీకు ఎదురులేని కాలం మీమాటకు విలువ పెరుగుతుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. స్వల్ప పేచీలు వస్తున్నా మీ పనులు నిర్విఘ్నంగా సాగుతవి. అసాధ్యమని వదులుకున్న పనులు తిరిగి ప్రారంభిస్తారు. మీ పనులతో పాటు బంధుమిత్రుల బాధ్యతలుపైన వేసుకుంటారు, అప్పుడప్పుడు శ్రమ ఎక్కువగా ఉండుటవల్ల విసుగుదల కల్గుతుంది. పనుల తొందరవల్ల భోజన సుఖం, విశ్రాంతి ఉండదు. అధికారులను చేసుకుంటారు. ప్రయాణాలు ముంచి చేసుకొని మీ పనులు చేయవలసి ఉంటుంది. మీరు అనుకున్న డబ్బు చేతికందుతుంది. మీ అవసరాలు తీరుతవి. పాడివంటలు అభివృద్ధిగా ఉండును. స్థిరాస్తి అభివృద్ధి కృషి అనుకూలిస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభకరంగా ఉండును. ఉద్యోగంలో ఉత్సాహం పెరుగుతుంది.

కుంభం

(ధనిష్ట 3, 4 శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3)

ఊపిరాడని పనులు చేతినిండా ఉంటాయి. శక్తికి మించిన ప్రయత్నాలు చేసి అందరకు ఆశ్చర్యం కల్గిస్తారు. అధికారుల ఆదరాభిమానాలతో తాచేదార్లు చేసే అన్యాయాలను సరిచేసుకుంటారు. సంఘరాజకీయాలలో ఎదుటి పక్షవారిని కూడా మెప్పించ కల్గుతారు కీర్తి ప్రతిష్టలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టు పనులు క్రొత్తవి సంపాదిస్తారు. గృహములు భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు వ్రాతకోతలు పూర్తి అవుతాయి. యంత్రములు వాహనముల లావాదేవీలు లాభించును, పాడివంటలు తృప్తిగా ఉంటాయి. శక్తికి మించిన ఖర్చులు చేస్తారు. ఆదాయం కూడా అదేవిధంగా హెచ్చుంటుంది, భార్యావర్గ బంధువులకు సహాయం చేస్తారు. కుటుంబంలో విందులు, వగైరాలు జరుపుకుంటారు. ఉద్యోగ వ్యాపారాలు శ్రమపడి లాభాలు సంపాదిస్తారు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి)

ఈ సమయంలో ఆటంకాలుతొలగి పనులు సక్రమంగా జరుగుతవి. సాహిత్య కృషి రాణిస్తుంది. రచయితలకు, పత్రికలకు సంబంధించిన వారికి నూతన అవకాశాలు కన్పించును. బంధుమిత్రులలో ఒకరికి అనారోగ్యం చేస్తుంది. వారికి సేవ చేసే భాగ్యం లభిస్తుంది. కవులు గాయకులు సన్మానాలు పొందుతారు. పాడివంటలు లోగడకంటె మెరుగుగా ఉంటాయి. అత్యవసర ప్రయాణాలు చేస్తారు. ఆదాయం చేతికందుతుంది. పుణ్య శుభకార్యాలకు డబ్బు ఖర్చు అవుతుంది. కంపెనీ షేర్లలోను, ఇన్స్యూరెంసులకు పెట్టుబడులు పెంచుతారు. నూతన పరిచయాలు చేస్తారు. ఎదురుచూస్తున్న వార్త లందుతాయి. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి కృషికి అప్తుల ప్రోత్సాహ ముంటుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు. అనుకూనాలు తీరిపోతాయి. 3,4 తేదులలో ఒక గొప్ప పని సాధించకల్గుతారు.

మీ ప్రశ్నకు జవాబు

యి. అ. (నికింద్రాబాదు) మీరు పెట్టబోయే వ్యాపారం లాభిస్తుంది.

పి. పా. రె. (శనిగరము) పరీక్షలో జయము, ప్రమోషన్ ప్రాప్తిస్తుంది.

ఎం. అ. స.వా (హైదరాబాదు) ముగ్గురు సంతానం సూచించుచున్నది.

కూ.నా.రె (శనిగరం) వచ్చే సంవత్సరం గవర్నమెంటు ఉద్యోగం దొరుకుతుంది.

సం.న,రా (గగన్ మహల్) మీ ప్రయత్నం నెరవేరుతుంది.

చి.సు.మ. (ఖుతుబ్ షాపురం) మీకు ఒకే భార్య ఉంటుంది. 25 వయసులో మొగ సంతానం కల్గి దీర్ఘాయుష్మంతుడవుతాడు. మీకు 29 నుంచి మంచి రోజులు ప్రారంభ మవుతాయి.

స.న,రా (బీదర్) మీరు గవర్నమెంటు ఉద్యోగంలో ఉంటారు. అన్యదేశ ప్రయాణ సూచనలు లేవు. 28 లో ప్రమోషన్ దొరుకుతుంది.

ము.బ.శ (దమ్మాలపాడు) వ్యాపారం లాభిస్తుంది. కాని కొంత కాలం పడుతుంది. వచ్చే సంవత్సరం గవర్నమెంటు ఉద్యోగంలో చేరుతారు.

అ. వెం.సు.రా (పత్తికొండ) మీ 36 వయస్సునుండి అన్ని విధాలా బాగుంటుంది.

కా.సీ.రె. (కామారెడ్డి) శ్రమమీద ప్యాసవుతుంది. 20 వయసులో ఉద్యోగంలో చేరుతారు.

కొ.జ. (సిద్దిపేట) హోటిలలో అనుకూలత తక్కువ.

కొం. గో.శం. (సైఫాబాద్) ఉద్యోగంలో స్థిరపడుతారు. పై చదువుకు ఆటంకములు వచ్చును.

బొ.నా (జూబ్లి నగరం) కష్టపడిప్యాసవుతారు.

టి.శం.సం (ఉట్నూరు) ఇంజినీరింగు చదువు ప్రయత్నం చేయండి.

చిం.జ (లచ్చిపేట) 1965లో ప్యాసవుతారు.

ఇం.జ (లచ్చిపేట) మీ వివాహ ప్రయత్నం సాగదు.

ఐ.సా (సుభాష్‌రోడ్డు) వరిడ ప్యాసవుతుంది.

కె.గి.ల (సూర్యాపేట) పై చదువుకు గ్రహబలం బాగుంది.

కూ.శ్రీ.వా.రె. (శనిగరం) మీ వివాహం ఆలస్య మవుతుంది. సోదరి వివాహం పై సంవరం జరుగుతుంది.

అ.ల.ప (కొత్తపల్లి) ఉద్యోగం మూడు మాసములలో లభిస్తుంది.

క.చం.మో (కరీంనగరం) మీకు ఇంజనీరింగు చదువు జరుగుతుంది.

మి,ర.సం (హైదరాబాద్) 22లో వివాహం, అప్పుడే స్థిరమైన ఉద్యోగం కూడా దొరుకుతుంది.

తో.మ (సుభాష్‌రోడ్డు) ఫిబ్రవరి తరువాత ఉద్యోగం లభిస్తుంది.

కొ.వెం.రా (సుల్తాన్ బజార్) చెన్నిలో చదువు పొగుతుంది.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులమ మీ భవిష్యత్తు గురించివ ఒక ప్రశ్నకు జవాబు యిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టిన స్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేదీ ....
విలాసము ....

అంగారక గ్రహానికి ప్రయాణం ఎప్పుడు? ఎలాగ?

ఖగోళ పరిశోధక సంస్థలు వేసుకున్న కార్యక్రమాలలో అంగారకగ్రహానికి మానవుణ్ణి పంపడమనేది కూడా ఒకటి మానవుడింకా భూమిచుట్టూ తిరిగేదశలోనే వున్నాడు గనుక అంగారక గ్రహానికి వెళ్ళేప్రయత్నం ఇప్పుడు సాధ్యపడేదేనా అని అడగవచ్చు.

మొదటి విషయం: అంగారక గ్రహాన్ని చేరుకోడానికి ఒక సంవత్సరం పడుతుంది. అంటే ఆ వెళ్ళే అంతరిక్షయాత్రికుడు సంవత్సరకాలం భారరాహిత్య స్థితిలో వుండవలసి వస్తుందన్న మాట దానికి మానవశరీరం తట్టుకోగలదా? ఇది తెలుసుకోవాలంటే మానవున్ని రోదసిలోకి పంపి భూమిచుట్టూ అనేకసార్లు త్రిప్పి పరీక్షించవలసి వుంటుంది. భారరాహిత్య స్థితిలో మానవుడు ఎక్కువకాలం బ్రతుకలేడనుకుంటే అతనికి కృత్రిమ పద్ధతుల ద్వారా బరువును కల్పించాలి అతడు ప్రయాణించే అంతరిక్ష నౌకను, దాని ఇరుసుమీద అది చక్రభ్రమణంలో తిరిగేటట్లు చేయడం ద్వారా ఇది సాధించవచ్చు. దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి.

రెండవది; అంగారక గ్రహానికి పంపే అంతరిక్షనౌక చాలా పెద్దదిగా వుండవలసివస్తుంది. కనుక దాన్నిపైకి పంపడానికి ఎంతో శక్తివంతమైన సాధనాలు కావాలి. ఆనౌకను భాగాలుగా పంపి అంతరిక్షం వాటినికూర్చే విధానం కూడా ఒకటుంది. కాని అది అంతమంచి పద్ధతికాదు. ఎందుకంటే అంతరిక్షంలో ఆ భాగాలను కూర్చేటప్పుడు నౌకలోకి గాలి చొరబడకుండా వుంటుందనే గ్యారంటీలేదు. అదీగాక అంతరిక్షంలో ఆకాశగాలను పరీక్ష చేసి, ఒకటిగా కూర్చే సాధనాలు కావాలి. వాటిని ముందు, పరీక్షించుకోవాలి, ఈ గొడవలేకుండా పెద్దదైనా సంపూర్ణ నౌకనే పంపడం ఉత్తమం.

మూడవది: అంగారక గ్రహానికి ప్రయాణమంటే, దాని వాతావరణంలోకి వెళ్ళడం, దానిమీదదిగడం, అక్కడి నుంచి మళ్ళీఎగరడం, తిరిగివచ్చి భూమిమీద దిగడం, ఇవన్నీ వుంటాయి. అంగారక వాతావరణంలోకి తొరబడితే, దానిమీద దిగడం కష్టంకాదు. చంద్రునిమీద దిగడంకంటేఅది తేలిక. ఎందుకంటే చంద్రునీచుట్టూ ఏవిధమైన వాయువు పరిచేష్టించిలేదు దిగడం సులభ. కాని అంగారక గ్రహంనుంచి పైకి ఎగరాలంటే ఎక్కువ శక్తివంతమైన రాకెట్ ఇంజను కావలసివస్తుంది. చంద్రునినుంచి ఎగిరి రావడానికి అంత శక్తివంతమైన ఇంజను అక్కర్లేదు. అంతేగాక ఎక్కువ వేగంతో వస్తే తిరిగి భూమిమీద దిగడం కష్టమైపోతుంది. దారిలో నౌక పేడెక్కిపోవచ్చుకూడా.

నాల్గవది; అంగారకునిలోకి మనిషిని పంపడానికి ముందు ఆ గ్రహాన్నిగురించి దానికి పోయేమార్గాన్ని గురించి, వివరంగా పరిశోధించవలసి వుంది.

ఐదవది: ఈ ప్రయాణానికి సంబంధించిన ఇతర సమస్యలు కూడా చాలా వున్నాయి. వాటిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయిఅవి పూర్తికాలేదు. 1975నాటికి చేరాలని ప్రయత్నం

ప్రయాణానికి మనం సిద్ధంగా వుండడమేగాక, ఆసమయానికి ఆ గ్రహం భూమికి దగ్గరలో వుండేటట్లు కూడా చూసి ప్లానుచేసుకోవాలి. లేకపోతే ఎంతో శక్తివంతమైన రాకెట్ ఇంజను కావలసి వస్తాయి. వాటికి ఇంధనం కూడా ఎక్కువఖర్చు అవుతుంది. అంగారకుడు, భూమి,సూర్యుడు ఒకేలైనులో వుంటూ, సూర్యునికి అంగారకునికి మధ్య భూమి వుండేపరిస్థితి రెండేళ్ళకోసారి సంభవిస్తూవుంటుంది.

అటువంటి పరిస్థితి 1963 ఫిబ్రవరి నెలలో వచ్చింది. అప్పుడు సోవియట్ యూనియన్‌లో అంగారకుని గురించిన పరిశోధన తీవ్రంగా జరిగింది. అంతకంటే అనుకూలమైన పరిస్థితి, అంటే. అంగారకుడు భూమికి అతిదగ్గరలో వుండే పరిస్థితి, 15-17 ఏళ్ళతోపాటు వస్తుంది. అది 1971లో వస్తుంది. కాని అప్పటికి మన ప్రయాణపు ఏర్పాట్లు అన్నీపూర్తి కావు.

మళ్ళీ ఈమూడు గ్రహాలు ఒకే లైనులో వుండడమనేది 1978.75లలో సంభవిస్తుంది. దాని తరువాత 1985 వరకూ అంగారకుడు మనకి చాలా దూరమైపోతాడు, అంతేగాక అప్పుడు సూర్యుడు కూడా చాలా తీవ్రంగా వుంటాడు.

లెక్కలువేసి చూస్తే 1981 నాటికి అంగారకుని చేరే అంతరిక్ష నౌకను పంపడానికి, 1971 నాటికి చేరే నౌకకు కావలసిన రాకెట్ ఇంజనుకంటే మూడు రెట్లు శక్తివంతమైన ఇంజను కావాలని తేలింది, 1975-85 మధ్యకాలం ప్రయాణానికి అనుకూలమైనది కాదు. 1985 వరకు వేచివుండాలంటే చాలా కాలం వృథా అవుతుంది అందుచేత 1975 అనుకూలంగా వుండవచ్చు. 75లో ప్రయాణం సాగించడంతోపాటు సన్నాహాలు ఇప్పటి నుంచీ ఆరంభమయ్యాయి.

చేరే విధానం

ఒక పద్ధతి ప్రకారం, శక్తివంతమైన రాకెట్, అంతరిక్షంలోకి వెళ్ళగలిగినంత దూరం వెళ్ళిన తరువాత అక్కడి నుంచి నౌకను అంగారకుని వైపు పంపుతుంది ఆ నౌక 100-120 రోజులు ప్రయాణం చేసి, అంగారక గ్రహ పరిధిలోకి ప్రవేశించి, దానిచుట్టూ తిరగవారంభిస్తుంది. ఆ తరువాత అది రెండు భాగాలుగా చీలిపోతుంది. అందులో ఒకటితల్లి నౌక రెండవది పిల్ల నౌక, అంగారక గ్రహం మీద దిగడల్సున్న బృందం పిల్ల నౌకలోకి మారతారు. అది మెల్లగా అనుకున్న చోట దిగుతుంది తల్లి నౌక అంగారకుని చుట్టూ తిరుగుతూనే వుంటుంది దానిలో మరొకబృందం వుంటుంది. అంగారకునిమీద దిగినవారు కావలసిన సమాచారం సేకరించిన తరువాత ఆపిల్ల నౌకలో ఎక్కి, పైకి ఎగిరి తల్లి నౌక తిరిగేపరిధిలోకి వస్తారు. తల్లి నౌక, పిల్లనౌకను తిరిగి తనలోకి తీసుకుంటుంది. ఆ తరువాత మరొకరాకెట్ సహాయంతో అంగారక గ్రహపరిధిని విడిచిపెట్టి భూమికి వచ్చేమార్గంలో ప్రవేశిస్తుంది భూమిమీదికి చేరడానికి ముందు ప్రయాణీకులబృందమంతా వేడిమినుండి కాపాడే మరొక భాగంలోకి మారతారు. ఆ భాగం విడివడి భూమిమీద దిగుతుంది.

కొంతమంది శాస్త్రజ్ఞులు ఈ విధానంలో ఇంకామార్పులు చేశారు. ఆ అంతరిక్షనౌక అంగారకుని చుట్టూ తిరగకుండా నేరుగాదాని ఉపగ్రహాలలో ఒకదానిమీద దిగుతుంది అక్కడినుంచి వీలు చూసుకుని పిల్లనౌకలో అంగారకునిలోకి ఒక బృందాన్ని పంపుతుంది.

మరొక విధానం ఏమిటంటే ఒకేసారి రెండు అంతరిక్ష నౌకలను పంపడం ఒక నౌకలోని వారికి వెళ్ళేప్పుడు గాని, తిరిగి వచ్చేటప్పుడుగాని ఏదైనా వైపరీతం సంభవిస్తే రెండోనౌక వారిని కాపాడుతుంది. అందులోని మనుషులు రెండో దానిలోకి మారతారు. కాని ఇది ఎంతవరకు సాధ్యమౌవుతుందో చెప్పలేమే

అంగారకునిలోకి వెళ్ళే ప్రయాణికులు చాలవరకు తమ నౌకనుతామే నడుపుకుంటారు. అయినా కూడా భూమితో నిరంతర రేడియో సంబంధం కలిగి వుండాలి అది కొంచెంకష్టమే అంగారకుని చుట్టూ తిరిగే సమాచార ప్రసారక ఉపగ్రహాల సహాయంతో అది సాధ్యం కావచ్చు.

పైన చెప్పిన సమస్యలన్నీ విజయవంతంగా పరిష్కరింపబడితే మనతరంలోనే అంగారకగ్రహానికి వెళ్ళివచ్చిన వారిని చూడగల్గుతాం.

వరకట్నాల దుష్ప్రభావం

మనం మహోజ్వలమయిన అధునాతన యుగంలో ఉన్నాము. విజ్ఞానం గ్రహాలపైపు పయనిస్తున్నది. కాని మానవ నైతికస్థాయి దిగజారిపోతున్నది. ఆడపిల్లను వివాహం చేసుకోడానికి వరకట్నం వరిగ్రహించడం మానవ నైతిక స్థాయి దెబ్బతిన్నదనడానికి ఒక మచ్చుతునకే.

ధనికులు వారి అమ్మాయిలకు తగిన వరులను "పెండ్లి" అనే మార్కెట్టులో కొనుగోలు చేసుకొంటున్నారు. కలవారి అమ్మాయిలు కులాసాగానే ఉంటారు. ధనికులకు ఆడపిల్ల వివాహం బోత్తిగా సమస్య కాదనడం వాహావం కాదు. ముఖ్యంగా మధ్యమ తరగతివారి తల ప్రాణం తోకకొస్తుంది. పేదలు కూడా తత్సమానమైన బాధే అనుభవిస్తున్నారు.

ఎదిగిన అమ్మాయి యింట్లోవుంటే తలిదండ్రులకు తలబరువుగా ఉంటుంది. ఏదోవిధంగా అమ్మాయికి వివాహం చేసి తీరాలని తలిదండ్రులు దీక్షవూనతారు.

పెండ్లి కొడుకును డబ్బుతో కొనవలసివచ్చింది. అబ్బాయిల గిరాకీ కోరుగా పెరిగిపోయింది. దేశ జనాభాలో స్త్రీలు విపరీతంగా పెరిగిపోయారా! అనిచూస్తే అదీలేదు.అయినప్పటికీ వరకట్నదురాచారం ఘోరంగా పరిణమించింది.

తినడానికికూడులేకఅల్లలాడిపోతున్న ప్రజలు వందలు, వేలు ఎక్కడ తెచ్చివివాహాలు చేయగలరో కట్టడంలేదు. నలుగురైదుగురు అమ్మాయిలుగల సంపాదాలు కట్నాలరూపంలో లంచాలు ఇవ్వలేక రూపుమాసి పోతున్నాయి. ఇల్లువాకిలి అమ్మేసి ఇందుమూలంగా ఖిడాటనకు గురైనవారు అనేకులున్నారు. ఇంకా వర్ణించనలవికాని సంఘటనలు జరుగుతున్నవి,

కట్నాలుతెల్లించలేని పరిస్థితులప్రాబల్యం వల్ల వివాహాలు సకాలంలో జరగడంలేదు. తద్వారా అనేక అవాంఛనీయఘటనలు వచ్చిపడుతున్నవి.

వాస్తవికదృష్టితో యదార్థాన్ని వీడించినట్టయితే వరకట్నం స్వీకరించే కార్యంలో యువతీయువకులను నిందించడానికి ఎక్కువ ఆధారాలు కనిపించడం లేదు. వారి తలిదండ్రులను సాగదీయడం మేలుగా తోస్తుంది. కట్నాలు స్వీకరించేది, జేరాలు ఆడేది, వివాహం నిర్ణయించేది, ఇటు యువతీకాదు, అటు యువకుడుకాదు. వీలుంటే కాస్త నచ్చిందో లేదో చూచుకోమంటారు. కొన్నిచోట్ల అదీలేదు. మిగతా వ్యవహారాలు తలిదండ్రులు చక్క బెట్టేది. తలిదండ్రులమాటవినక రిజిస్టరు వివాహాలు చేసుకొనే వారు కూడా ఉన్నారు.

ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి వరకట్నం స్వీకరించడాన్ని నిషేధిస్తూచట్టం చేసింది. చాల సంతోషం. దీనిద్వారా కట్నం స్వీకరించేవ్యక్తులు నేరస్థులు. వరకట్నాలు తీసుకొనేవారంతా శాసనాన్ని ఉల్లంఘించి సంఘ శ్రేయస్సుకు చిచ్చుపెట్టేకార్యక్రమంలో భాగస్థులన్నమాట. శుభకార్యం పేరిట జేబులు నింపుకొని శెభాష్‌అని గౌరవనీయులుగాచెలామణి అయ్యే నేరస్థులు.

తన కడుపున పుట్టిన కొడుకుని ఒక యంత్రంగా తయారుచేసి బజారులో అమ్ముకునే వ్యాపారవస్తువుగా తన స్వహస్తాలతో కట్నాల కాటాలోవేసి అమ్ముకొంటున్నానని కన్యతండ్రి(తల్లి) ఒక్కసారి ఆలోచిస్తే చేసే అపరాధంలో పుస్సు అంటకార్థం అర్థం అవుతుంది.

కాబోయే కోడలు దగ్గర కట్నం ఎందుకు తీసుకోవాలనేది ఆలోచించడం సముచితం. కొడుకుసుఖాన్ని కోరేతండ్రి కట్నం ఆశించడు. తన మనస్సుకు నచ్చినంత కట్నం ఇచ్చిందే తనకోడలు కావాలని కోరేది ఒకరకమైన నియంతృత్వం కుటుంబం అనే ప్రాన్యదృష్టి, సంకుచిత దురభిమానం పెరిగిపోతుంది. కూతురు మీద ఉండే మమకారంతో తలతాకట్టు పెట్టి, సర్వత్యాగంచేసి, కొనప్రాణంతో తెచ్చి వన్నుగాచెల్లించిన ఆసొమ్ము శావగ్రాస్తం. దానిద్వారా ఆశీర్వారం, ఐశ్వర్యం రావడం దుర్లభం. కట్నం స్వీకరించడం అనేది, కన్నకొడుకును అమ్ముకొనడం అనేది గురించిన వ్యక్తిలో నైతిక జీవకణాలు లేవనిచెప్పాలి. నాకొడుకుకు సాటియైన భార్యను చేయాలి. వారికి పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వాలి. కలకాలం చిలకాగోరింకలుగా జీవించగలిగే ఉత్తమ గుణవంతురాలే కావాలి. డబ్బుకాదు. గుణమే ప్రధానంఅనేబుద్ధి, శుద్ధి, గురి ఒకతండ్రిలో శూన్యమయినపుడు, అతడు అడవాల అనాగరికుడే.

అమెరికాదేశంలో అబ్రహాంలింకను కాలంలో కానిసలను అమ్ముకొనేవారు. మనదేశం ఆలాంటి దౌర్భాగ్యస్థితి ఎరుగదు. బంతులను మాత్రం అమ్మడం జరుగుతుంది. అజ్ఞానావస్థలో అలవాడు కానిసలను అమ్మేవారు. ఈనాడుపశ్చాత్నాగరికులమని చెప్పుకొనే పెద్దమనుషులు, ఒకప్రక్క స్త్రీ పురుషులుసమానమంటూ కూడా పెండ్లికి ముందు జేర

నేపాల్‌కు 30 కోట్లకు పైగా భారత సహాయం

ఖాట్మండూ, నవంబర్ 2 (పి.టి.ఐ)

నేపాల్‌లో ప్రస్తుతం ఇండియా 105 అభివృద్ధిపథకాలను అమలు పరుస్తున్నది. నేపాల్ ఆర్థికాభివృద్ధికి ఇండియా వ్యయపరచ సంకల్పించిన మొత్తం 29 కోట్ల 40 లక్షలు.

నిర్మాణం పూర్తిఅయిన పథకాలకైన వ్యయం ఈమొత్తంలో చేరలేదు. భారత నేపాల్ రహదారి (త్రిభువనరాజ్ పథ్) నిర్మాణ నిర్వహణకే ఇంతవరకు 4కోట్ల 40 లక్షల రూపాయలైనది.

ఖాట్మండూ విమానాశ్రయ నిర్మాణానికి 40 లక్షలైనది. నిర్మాణం పూర్తి అయిన తదితర ప్రాజెక్టులపైన మరో కోటి రూపాయల వరకు వ్యయమైనది.

ఆహ్వానము

1-11-1963 తేదీన ప్రారంభించబడినది — ఫోను: పి. పి. 9

మూడ్డ వరకికి అన్ని సౌకర్యములు కలిగి, ఆహ్లాదకరముగా శుభ్రచుటకు రుచిగాను, శుచిగాను పదార్థములు తయారుచేయబడును.

రవీంద్ర

కాఫీ, భోజన విశ్రాంతి భవన్

మెయిన్ రోడ్, బోకరు ఆఫీసు ప్రక్కన

సూర్యాపేట, నల్గొండజిల్లా

ప్రో॥ గవ్వా కేశవరెడ్డి

జింఖానా రేసెస్

ఆదివారం 1963 నవంబర్ 3

ఏడు రేసులు : మొదటిపందెం 2-30 గంటలకు

కొండవీడు కప్పు

12 సంవత్సరాల లోపు పిల్లలకు స్త్రీల రేట్లు తీసుకోబడును

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

ఈ చిత్రంలో!

ఉత్తరకుమారుడుగా

రేలంగి మనుమడు వినండి

చూడండి!!

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

రోజు 3 ఆటలు: 2-30. 6-15. 9-30 — నవయుగ

తరలిపోయే మహాప్రపంచం

(6వ పేజీ తరువాయి)

పర్యాట్లుకూడా పూర్తవుతాయి అంతేకాదు ఆ పట్టణంలో పోలీసు, ట్రాఫిక్ అగ్నిమాపక దళాలు, మున్సిపల్ అధికారులందరినీ వివిధ రకాల నిబంధనలను తూచా తప్పకుండా పాటించినట్టు నచ్చచెప్పవలసిఉంటుంది ప్రదర్శన సమయం సమీపించడంతో టిక్కెట్లకై రద్దీ ప్రారంభమవుతుంది.

సర్కస్ మేనేజర్ కూరణరంగంలో సేనానికి పోలిక

సర్కస్ సంచార కార్యక్రమాన్ని రూపొందిన నే సమయంలోనే ఎంతో జాగ్రత్తతో వాతావరణం ప్రతికూలించి ప్రదర్శనలకు అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాలి అలాంటి అవరోధం తటస్థిస్తే ఇక నష్టం అపారం.

అందుచేతనే రణరంగంలో సేనాని మాదిరిగానే సర్కస్ యజమాని కూడా తన కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి. కలిసి రాకపోతుందా అనే ఆశతోపనిషయాన్ని అలక్ష్యం చేయడానికి వీలులేదు". ఏది ఏమైనా సర్కస్ ప్రదర్శనలు నిరంతరాయంగా సాగిపోవాలనిందే" అనేది మంత్రాక్షరి. సమస్తం ఆ దృష్టితోనే రూపొందించుకోవాలి.

ప్రదర్శనాలు జరిగే ప్రధానమైన దేరాదాటి - వెళ్ళితే సంచారనగరమే సాక్షాత్కరిస్తుంది, సిబ్బందికి, జంతుగణాలకు ఆహారం, వస్త్రాలు, నివాసం మొదలైనవాటి విషయంలో సర్కస్ స్వయంసమృద్ధం ఉండక తప్పదు.

రోజుకు ఐదువేల ఖర్చు

ఈ మంది మార్బలాన్నంతటికీ వారి వారి అభిరుచులకు తగ్గట్టుగా ఆహారపానీయాలను సమకూర్చడానికి రోజుకు ఐదువేల రూపాయల ఖర్చు అవుతుంది. సర్కస్ కళాకారుల సిబ్బంది స్వయంగా తమకు ఇష్టమైనట్టుగా వంట చేసుకొంటారు. పెద్ద భారీ ట్రక్కులలో శీతోష్ణాల తాపానికి తట్టుకొనే రీతిలో నివాస గృహాల నిర్మించడం జరుగుతుంది.

ఆ మహా సౌధంలోని వేర్వేరు వాటాల మాదిరిగా వీటిలోని వేర్వేరు నివాసాలను ఏర్పాటు చేస్తారు. అందరువాటిలో సర్దుకొని కాలంగడుపుతుంటారు.

జంతువులను కొంత ఎడంగా శాస్త్రీయంగా ఏర్పాటుచేసిన షెడ్లలోఉంచుతారు ప్రయాణం కావలసిన సమయం రావడంతోనే నిముషాలలో అనీ ట్రక్కులలో అమరుతాయి.

కఠిన శిక్షణ

సర్కస్ అనేక కళలతో కఠినమైన శిక్షణ ద్వారా తప్పలవడదు, అయితే ప్రొఫెసర్ దామోదరన్ వీలైనంతవరకు దానిని ఆహ్లాదకరంగాను, సౌజన్య ప్రదంగాను రూపొందించారు. కళాకారులు కేవలం ధనార్జనాదృష్టితోనే వచ్చినవారు కారని ఆయన అభిప్రాయం. వ్యాయామ కళవల్ల అత్యధిక ఆనందే వారి వృత్తి చేపట్టడానికి కారణం.

సాధక బాధకాలు

ఉత్సాహోల్లాసాలతో కన్నుల పండువుగా అందరికీవినోదం చేకూర్చే సర్కస్ సంస్థలకు పెక్కు సాధక బాధకాలున్నాయి. పెక్కు కంపెనీలు మూతపడడం కూడా కద్దు.

శారీరక బలవిన్యాసాన్ని కళగా పరిపూర్ణస్థాయికి రూపొందించి మానవులని సాహసప్రయత్నాన్ని మనోహర రూపంలో ప్రదర్శించడమే లక్ష్యమైనా, పెక్కుమంది పరస్పర సహకారం ఫలితంగా సాగే కృషి అయినా, వన్యమృగ రక్షణ అంటూ మహానాయకులు మహోపన్యాసాలు చేస్తూ, శాసనాలను సైతం రూపొందిస్తున్న ఈ రోజులలో సర్కస్ కంపెనీలకు ఆశించతగినంతగా ఆదరణ లభ్యంకావడంలేదు.

సర్కస్ సంస్థలవల్ల దేశమంతటా రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అవలంభించడంఅవసరం సర్కస్‌లను ప్రభుత్వం తగినంతగా ప్రోత్సహించాలి. ఈ కళలో ఆరితేరినవారిని సత్కరించారు.

ప్రభుత్వం స్వయంగా పూనుకొని అన్ని ప్రధాన నగరాలన్నిటిలో శాశ్వతంగా ఉపయోగపడే సర్కస్ స్టేడియమ్‌లను నిర్మించడం ఎంతైనా అవసరం.

సైగాన్ తిరుగుబాటు

(1వ పేజీ తరువాయి)

భవనం కావలా సైనికుల కేంద్ర స్థావరాన్ని తిరుగుబాటుదారులు కైవసం చేసుకొన్నారు. కాని అర్ధరాత్రి వరకు పరిస్థితి అయోమయంగానే ఉంది.

తాను ఒక నిర్ణయానికి రావడానికి కొంత వ్యవధి అవసరమని దిన్ జెమ్ కోరినట్టు తిరుగుబాటు వర్గానికి చెందిన సైనికాధికారి పేర్కొన్నారు. రాజభవన కావలా సైనికుల కేంద్ర స్థావరం వద్ద రాత్రిఅంతా మంటలు కనిపించాయి

తిరుగుబాటుదారులు నగరంలో కర్ఫ్యూ ప్రకటించారు వార్తలసేకరణకై వీధులలో తిరుగుతున్న పత్రికా విలేఖరులు మరుతుపాకుల కాల్పులమధ్య అనేకసార్లు చిక్కుబడ్డారు. ఫిరంగులు, ఇతర ఆయుధాల కాల్పులతో వీధులు మార్మోగాయి.

దిన్ జెమ్ సోదర ద్వయాన్ని తిరుగుబాటుదారులు అరెస్టుచేసి, చర్చికి తీసుకువెడుతుండగా తప్పించుకుపోయారనీ. వారిద్దరిని తిరిగిపట్టుకొన్నతర్వాత ఆత్మహత్య చేసుకొన్నారనీ సైగాన్ రేడియో ప్రకటించినట్టు అక్కడ నుండి అమెరికా రాయబారి కార్యాలయం తెలియచేసింది,

దిన్ జెమ్, అతని సోదరుడు విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకొన్నట్టు బాంకాక్ వార్త పేర్కొంటున్నది.

సైనిక మండలి పరిపాలన

సైగాన్, నవంబర్ 2 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్‌లో ప్రస్తుతానికి విప్లవ సైనిక మండలి పరిపాలన సాగకలదని తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మేజర్ జనరల్ డువాంగ్ వాన్ మిన్ నేడు రేడియో ప్రకటనలో పేర్కొన్నారు. దిన్ జెమ్ స్థానే నూతన అధ్యక్షుని నియామకం జరగదని జనరల్ మిన్ పేర్కొన్నట్లు సైగాన్ రేడియో ప్రకటించింది. రాజ్యాంగాన్ని సస్పెండు చేసి, నేషనల్ అసెంబ్లీని రద్దుచేసినట్లు విప్లవ మండలి సభ్యులు సంతకంచేసిన మరొక ప్రకటన పేర్కొంటున్నది.

వృత్తిధర్మంలో కిటుకులు

(5వ పేజీ తరువాయి)

పట్టుకొని. అమీన్ సాహెబ్ దగ్గరకుతీసుకపోతానని సున్నితంగా బెదిరించు. బలవంతం చేస్తూన్నట్లుగా ఉండకూడదు. అప్పుడు తప్పనిసరిగా వాళ్ళు ఏదోకొంత ముట్టజెప్పుతారు. ఇలాంటి సందర్భాలలోని సేలజీతానికి తక్కువ వస్తూండదు—సాధారణంగా. అమీన్ సాహెబ్ దగ్గరకు తీసుకపోతే యింకా ఎక్కువగా గుంజుకొంటాడనేది నీకు తెలుసుగా. బాగా ఆలోచించుకో, ఈ నెలలోవచ్చిన కేసుల్లో కోర్టుకేమీ ఎక్కలేదు గదా, అక్క డేఉంది కిటుకు !"

"ఇలాంటి వద్దతులు అవలంబించాలంటే నా మనస్సెందుకో బాధపడుతూ ఉంటుంది."

"నువ్వు పోలీసుశాఖలో రాణించాలంటే—పోనీ.... కనీసం నిలదొక్కుకోవాలని ఉంటే నీమనస్తత్వం మార్చుకోక తప్పదు. మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం; చాల దొడ్డది; గోమాత లాంటి బుద్ధి—మన ప్రభుత్వానిది. దిన పత్రికల్లో నువ్వుగూడ చూస్తేఉండొచ్చు అనుకొంటా. మహారాష్ట్రలోని ఒక తహశీలుదారుగారు జాతీయ రక్షణనిధిలో కొంత "గుటకాయస్వాహా" చేసినందుకు ప్రభుత్వంవారు వేసిన శిక్ష ఏమిటో తెలుసా? కేవలము పదిహేనుదినములు సస్పెండ్ చేశారట! అంతే. అలాంటి పనులకు కొన్ని దేశాల్లోఅయితే ఉరిశిక్ష గాని పేల్చివేయడంలాంటి శిక్షలుతప్ప మరో శిక్షలుండవు. మన ప్రజాస్వామ్య ప్రభుత్వం తప్పుచేసిన మన అధికారులను గాని ప్రజలనుగాని ఎప్పుడూ అటువంటి శిక్షలు విధించి తన మంచితనాన్ని చెడగొట్టుకోదు."

"అయితే తప్పనిసరిగా పద్ధతులు మార్చుకోవాలంటావ్ ?"

"తప్పతుందా నాయనా, కలియుగం, ద్వాపర యుగంలోనే. అవసరమైతే వాసుదేవుడు లాంటివాడు గాడిదకాళ్ళు! పట్టుకొన్నాడు! అయితే మనమో, వాసుదేవునికంటె అనేకరెట్లు గొప్ప. ఉద్యోగరీత్యానే ఘరానాగా కొంచెం మన "నియమాలను" సడలించుక ప్రవర్తిస్తే మనశాఖలోనే మనకు స్వర్గం కనిపిస్తుంది తెలుసా ?"

"ఆ....., కాని మన అధికారులకు తెలుస్తే....."

"మళ్ళీ దారితప్పుతావ్; అధికార్లకు తెలిసేనయ్యా మనకు తక్కువ జీతాలు యివ్వడం. అంటే యింకోవిధంగా ఎటుగూడి మన శాఖలో జీవనోపాధికి గల తెన్నులు ప్రతికాన్ స్టేబులూ తెలుసుకోగలడనే వారి ఉద్దేశం. కాన నువ్వేమీ గాభరా పడవలసిన పనిలేదు. మనశాఖవారు మనపై ఎంత కృపజూపుతున్నారో యిప్పటికయినా బోధపడిందా ?"

"ఆ బోధపడింది."

"అయితే బోలో—పోలీసు శాఖ.... జిందాబాద్, పోలీస్ శాఖా...."

"జిందాబాద్!"

వధువు కావాలి

(8వ పేజీ తరువాయి)

అన్నారు.

జోళం: అయితే ముహూర్తం ఎప్పుడు పెట్టుకుందాం?

జోహుకుం: ముహూర్తమా? ముహూర్తమేమిటండి?

జోళం: అదేమిటండి అలాఅంటారు? పెళ్ళి అనుకున్న తరువాత ముహూర్తం పెట్టుకోకుండా ఎలాగు?

జోహుకుం: పెళ్ళి? ఎవరిది పెళ్ళి?

జోళ : మీ అమ్మాయికీ మా అబ్బాయికీ పెళ్ళి అనుకున్నాంగా?

జోహుకుం: నాకసలు ఆడపిల్ల లేదే?

జోళం: అడపిల్లకదూ? మరి ఇందాకటి నుంచి మీరెవరి గురించి చెప్పారు? మీనా మీ అమ్మాయి పేరుకాదూ?

జోహుకుం: మీనా మా రేడియోగ్రాంపేరండి. నేను మీనా రేడియోగ్రాం ఏజెంటును. ఆనందర్భంలో నేనుమిమ్ము కలుసుకోవాలని వచ్చాను.

జోళం: చంపావయ్యా! నేను మా వాడికోసం వధువు కావాలని పత్రికా ప్రకటన యిచ్చి ఇవ్వాళ్ళ ఇంటర్వ్యూ పెట్టాను —వాళ్ళ మధ్యలో నువ్వు వచ్చిదూరావు! తమ్ముడూ!

లోళం: ఏమిటన్నయ్యా!

జోళం: మన శ్రమంతా వృథా అయింది తమ్ముడూ!

[సెక్రటరీతో] సెక్రటరీ! ఇవ్వాళ్ళటికి చాలుఇంటర్వ్యూలు! వచ్చినవాళ్ళందర్నీ వంపించివేయ్!

[అన్నదమ్ములిద్దరూ దిగాలు పడిపోయారు.

ఉత్తర ధ్రువ జ్యోతులకు కారణం యేమిటి?

(4వ పేజీ తరువాయి)

స్పియర్) సంబంధించిన విషయాలను గురించిజోశ్యంచెప్పటానికితోడ్పడుతుంది

ఒక్కొక్కప్పుడు రేడియో తరంగాలు సరిగ్గారావు. అటువంటప్పుడు "అయస్కాంతపు తుఫాను" చెలరేగుతున్నదని అంటారు. ఆ సమయంలో యెక్కడో యీధ్రువజ్యోతి వెలసిందన్న మాట. ఇవిగా రేడియో తరంగాల ప్రసారంలో కనబడేమార్పుగూడా ధ్రువజ్యోతులగురించి పరిశోధనలు జరపటానికి విలువయిన సమాచారాన్ని అందజేస్తాయి.

కారణాలు

"సౌరమండలంలో ప్రేలుళ్ళు సంభవించినపుడు విడుదలయ్యే ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు విపరీతమైన వేగంతోవచ్చి భూమిమీదికి రావటంవలన ధ్రువజ్యోతి ప్రక్రియలు కొనసాగవచ్చును. ఈ ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు భూమండలం నుండి 100 మొదలుకొని 1,000 కిలోమీటర్ల యెత్తున అనగా అయనావరణంలోని కణాలు పరమాణువులతో గుద్దుకొన్నప్పుడు ధ్రువజ్యోతులు ఉత్పన్నమవుతాయి. అన్ని ఎలక్ట్రిక్ ప్రవాహాలలో వలెనే సూర్యమండలంనుండి ప్రవహించే ఎలక్ట్రాన్, ప్రోటాన్ల ప్రవాహానికి ప్రత్యేకంగా అయస్కాంత క్షేత్రం వుంటుంది. భూమండల అయస్కాంతక్షేత్రం మీద యీ అయస్కాంత క్షేత్రప్రభావం పడి క్లిష్టమైనప్రక్రియ కొనసాగినప్పుడు రేడియో సంబంధాలు దెబ్బతింటాయి. దీనివల్ల ఒక్కొక్కప్పుడు సుదూరప్రాంత టెలిఫోను సంబంధాలు, టెలిగ్రాఫ్ సంబంధాలు కూడా దెబ్బతింటుంటాయి. అందుకే వాతావరణం గురించి రోజూ జోశ్యంచెప్పినట్లే, అయనావరణకు సంబంధించిన విషయాల గురించి కూడా జోశ్యంచెప్పటం చాలా అవసరం.

"ధ్రువజ్యోతులగురించి యిటీవల జరిగిన పరిశోధనలేమిటి?"

ప్రస్తుత అభిప్రాయాల ప్రకారంధ్రువకాంతులు ఉత్తరమండలంలోనూ, దక్షిణ మండలంలోనూ ఒకేతడవ కనబడవచ్చును. ఎందువల్లనంటే భూ అయస్కాంతక్షేత్రం సౌరకణాలనుతన ఆధీనంలోకి తీసుకొంటుందిగాబట్టి ఉత్తర, దక్షిణ మండలాల్లో ఒకేవిధమైన ప్రక్రియలు కొనసాగాలి."

సోవియెట్—ఫ్రెంచి సమష్టికృషి

"ఈకొత్తసిద్ధాంతాన్ని రుజువు చేయటానికి ఇంకాయేవైనా ఆధారాలు వున్నాయా?"

"ఈసిద్ధాంతం పరిపూర్ణమవటానికి రుజువుచేసుకోవేందుకు మేము ఫ్రెంచి విజ్ఞానశాస్త్రవేత్తలతో సమష్టికృషి జరిపాము. ఒకేవిధమైన యంత్రపరికరాలను ఉపయోగిస్తూ ఫ్రెంచి విజ్ఞానశాస్త్రవేత్తలూ, మేమూ ఉత్తరధ్రువ జ్యోతులనూ, దక్షిణధ్రువజ్యోతులనూ పరిశీలించాము.

ఉభయులం సేకరించినసమాచారమూ కొత్తసిద్ధాంతం పరిపూర్ణమైనదేనని రుజువు చేస్తున్నది.

సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్

సహాయార్థం

'ప్యార్‌కియాతో డర్నాక్యా' ప్రత్యేక ప్రదర్శన

సాంఘిక, మానవసేవా సంస్థయిన లయన్స్‌క్లబ్, సికింద్రాబాద్ శాఖ చేసే కార్యక్రమాల సహాయార్థం ఈ చిత్రం ప్రత్యేకప్రదర్శన ఒకటి, విడుదలరోజుకు ముందు రోజున నవరంగ్ టాకీస్‌లో ఏర్పాటు చేయబడింది. చిత్రం విడుదలకాకుండా ఒకసంస్థ సహాయార్థం ఇటువంటిప్రదర్శనను ఏర్పాటుచేయడం బంటనగరాలచరిత్రలో ఇదే మొదటిసారి. ఆసందర్భంలోమాట్లాడుతూ, క్లబ్ కార్యదర్శిలయన్ శ్రీయం.జి. రామచందర్, ఈశాఖ నూతనంగా అరంభించబడినదనీ, ఆ కారణంగా ఈ ప్రదర్శన చిరస్మరణీయమైనదని అన్నారు లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ లయన్ శ్రీ మొహియుద్దీన్ అహమద్ ప్రపంచమంతటా 120 కి పైగా దేశాలలో 17వేల క్లబ్‌శాఖలు సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయనీ, అవన్నీ గత సంవత్సరం పదిమిలియన్ పౌండ్లను విరాళాలుగా వసూలు చేసి వివిధ సాంఘిక సేవారంగాలలో ఖర్చుచేసినదనీ, ఈ విధమైన కార్యక్రమాలను భారీఎత్తున నిర్వహిస్తున్న ఏకైక సంస్థ ఇదేనని అన్నారు. నిధి వసూలు కమిటీ అధ్యక్షులు లయన్ శ్రీ జి. ఎస్. సత్యనారాయణ ఈ చిత్రాన్ని ప్రత్యేక ప్రదర్శనలో ప్రదర్శించడానికి అనుమతిచ్చిననిర్మాత, దర్శకుడు శ్రీ బి. ఎస్. రంగాకు, చిత్రాన్ని ప్రదర్శించడానికి నవరంగ్ థియేటరును ఉచితంగా ఇచ్చిన థియేటరు నిర్వాహకులు శ్రీ శ్రీచంద్‌జీ, చిత్రం విడుదలశాఖలయిన ప్రకాష్ పిక్చర్స్ (సికింద్రాబాద్), ప్రదర్శన ప్రచారంకోసం తో డ్పడిన "డక్కన్ క్రానికల్", "నియామత్", "రహబుమా- ఎ. దక్కన్" పత్రికలకు, ఈ మహాకార్యంలో సహకరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలర్పించారు.

నగరంలో సినిమాలు

తెలుగు

బసంత్	—	నర్తనశాల
అంజలి	—	నర్తనశాల
ప్రభాత్	—	బందిపోటు
పెలెస్	—	బందిపోటు
సాగర్	—	లజ్జాధికారి
ప్యారడైజ్	—	లజ్జాధికారి
కమల్	—	పెంచిన ప్రేమ
అజంతా	—	పెంచిన ప్రేమ
అశోక్	—	గురువును మించిన శిష్యుడు
రాజేశ్వర్	—	గురువును మించిన శిష్యుడు
రవాత్	—	శ్రీ తిరువళ్ళువర్ కథ

హిందీ

దిల్‌షాద్	—	మెరె మహబూబ్
మినర్వా	—	మెరె మహబూబ్
రాయల్	—	సుస్నేరి నాగిన్
కృష్ణా	—	సుస్నేరి నాగిన్
పాలస్	—	ఉస్తాదోంకె ఉస్తాద్
అలంకార్	—	ఉస్తాదోంకె ఉస్తాద్
లిబర్టీ	—	తెరె ఘర్ కె సామ్నే
జమరుద్	—	దిల్ హీతో హైహై
నటరాజ్	—	దిల్ హీతో హైహై

ఇంగ్లీషు

దీపక్	—	దిగర్స్ ఆఫ్ నెవరోన్
ప్లాజా	—	సౌత్ పసిఫిక్
ఎంబసీ	—	పీటర్ నెవర్
లైట్ హౌస్	—	డే ఆఫ్ ది జాకాల్
డ్రీమ్‌ల్యాండ్	—	ది సెవెన్ ఇయర్ ఇచ్
టివోలి	—	వర్జిల్ నూన్

నేడు నాలుగు ప్రదర్శనలు : 10-00, 3-00, 6-00, 9-00

నేడే చూడండి ! నేడే చూడండి ! !

సర్కస్ చరిత్రలో మొదటిసారిగా ప్రవేశపెట్టబడిన

మల్టీపర్పస్ కలర్ స్పాట్‌లైట్లతో

మొదటినుంచి చివరవరకూ అత్యంత వినోదాన్నిచ్చే.....

కమలా సర్కస్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో, హైదరాబాద్

* ప్రపంచ వింతలలో ఎనిమిదవదిగా పేరు గాంచినది *

* సర్కసులలో ప్రప్రథమంగా రెండు చింపంజీలను ఇందులోనే మీరుచూస్తారు. చింపంజీలు జంతువులు అనేకం ప్రయాణం చేసే రైలు ఇంజనును నడపడం మీరు కనీ వినీ ఎరుగరు. దానినికూడా ఇందులోనే చూస్తారు.

ఇదేగాకుండా

* సుప్రసిద్ధ కళాకారులు, అత్యధికమైన ఎత్తులో ఉయ్యాల లూగే ప్రదర్శనలు,

* బెల్జియం, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఇటలీ, జపాన్, చైనా, భారతదేశాలకు, చెందిన 350 మంది కళాకారులు, సుశిక్షితులైన పసుగులు, పెద్దపులులు. సింహాలు, గుర్రాలు, ఒంటెలు, ఎలుగుబంట్లు, చింపంజీలు మొదలైన 800 జంతువులు కనీ వినీ ఎరుగని అసమాన, ఆశ్చర్యజనక, అద్భుతమైన ఫీట్లు మిమ్మల్ని మీరు మర్చిపోయేలాచేస్తాయి. ఒడలుపులకరింపజేసే ఈ ప్రదర్శననునేడే చూడండి

రోజు 3 ప్రదర్శనలు : 3-00, 6-00, 9-30

ఆదివారాలలో ఉదయం 10-00 గంటలకు ప్రత్యేక ప్రదర్శన

ప్రవేశరుసుములు : బాక్స్‌సీట్ రు. 5/—, స్పెషల్ క్లాస్ రు. 3—50, మొదటి తరగతి రు. 2—80, రెండవతరగతి రు.1—56,గ్యాలరీరు.0—84

ఎడ్వాన్సు బుకింగు గ్యాలరీకి తప్పించి మిగిలిన తరగతులన్నిటికీ ఉదయం 9గంటలు మొదలు12గంటలవరకు గలదు.

కమల్ : హైదరాబాద్
అజంతా : సికింద్రాబాద్
శ్రీనివాస్ : వరంగల్



శ్రీ కృష్ణసాయి ఫిల్మ్స్

పెంచిన ప్రేమ

నిర్మాత: యర్రాఅప్పారావు :: దర్శకత్వం: కృష్ణన్ పంజు.

నేడు 4 ఆటలు : 10-00, 2-30, 6-00, 9-30

నేడేచూడండి ! నేడేచూడండి !!

అందాలు-ఆకర్షణలతో, అద్భుతసాహసాలు-సంగీతాలతో చిత్రవిచిత్ర సమరాలు భీభత్స సన్నివేశాలతో కనుల విందైన ఛాయాగ్రహణ నైపుణ్యంతో సమర్పించబడిన నవరస భరిత మహోజ్వల వినోద చిత్రం

విఠల్ ప్రొడక్షన్స్‌వారి

గురువును మించిన శిష్యుడు

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య — సంగీతం: కోదండపాణి

కృష్ణకుమారి, కాంతారావు, రాజబాబు, బాలకృష్ణ, సత్యనారాయణ, లంక సత్యం, ముక్కామల, రాజశ్రీ, రమాదేవి, బృందావనం

అశోక్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

తదుపరి నూర్పు: లక్ష్మీ - వరంగల్

రాజేశ్వర్‌లో కొత్త రేట్లు : 0-50, 0-80, 1-20, 1-50, 2-35, 3-00 — పూర్ణ రిలీజ్ —

నేడే చూడండి ! నేడే చూడండి !!

ఇంతవరకు పమ్మికపూర్ ఇతర చిత్రాలలో పోషించిన పాత్రలకు ఈ చిత్రంలో ఇతను నిర్వహించిన పాత్రకు గల భేదాన్ని చూచి తెలుసుకోండి

విక్రమ్ ప్రొడక్షన్స్ (మద్రాస్) వారి

ప్యార్‌కియాతో డర్నాక్యా

నిర్మాత, దర్శకుడు: బి. ఎస్. రంగా — సంగీతం: రవి — పాటలు: షకీల్

నవరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు : 12-15. 3-15. 6-30. 9-30

రేపటినుంచి రోజు 3 ఆటలు

మోహన్-పొరంగాబాద్ — విజయ-లాతూర్

-ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్-

32 వ..... వారం! రీగల్ లో 3, 6, 9-45

లవకుశ

32వ వారం: రాజరాజేశ్వరి-వరంగల్
5వ వారం : నాగేశ్వర్-కొత్తగూడెం
4వ వారం : భారత్-తిరువగిరి
3వ వారం : శ్రీ కృష్ణ-నూర్యాపేట
2వ వారం : నిటీటాకీస్-రాయచూర్
ఫ్రమియా రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietor at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. L.M.E.E. Editor: Gora Sastry.